
పచ్చల లోయ..
పాతాళసుందరి
శ్రీసుధామయి




## పచ్చలలోయ ... పాతాళసుందరి

**అ**వి ఆరావళీ పర్వత ప్రాంతాలు. ఎన్నో యోజనాలలో విస్తరించి ఉన్న ఆ ఆరావళి పర్వతాల నడుమ భాగంలో ఒక దేశం విస్తరించి ఉంది. అదే ఆరావళి దేశం. ఆ దేశానికి మహారాజు ఆకాశవర్మ. ఎత్తయిన కొండలు దేశానికి రక్షణగా పెట్టనిగోడల వలె ఉండేవి.

ఎత్తయిన శిఖరాలు మాత్రమే కాక సువిశాలమైన పచ్చిక మైదానాలు నదీప్రాంతాలు మాత్రమే కాక అనేక లోయలు కూడా ఆరావళి ప్రాంతాలలో ఉండేవి.

**ఆకాశవర్మ పాలనలో రాజ్యప్రజలందరూ సుఖశాంతులతో జీవించేవారు. ఆకాశవర్మ ధర్మపత్ని ధరణీదేవి. వారి కుమారుడైన విజయవర్మ గురుకులంలో విద్యను అభ్యసిస్తు ఉండేవాడు.**

**ఆరావళి రాజ్యంలో సువిశాలమైన ప్రాంతాలతో పాటు పెట్టనిగోడలవలె కొండశిఖరాలు ఉండటం మూలాన ప్రజలందరూ దాదాపుగా కొండశిఖరాలను ఆనుకుని నివాసగృహాలు ఏర్పాటు చేసుకునేవారు. మహారాజైన ఆకాశవర్మ  ప్రజలకు ఎటువంటి కష్టాలు లేకుండా అనేక సదుపాయాలను వసతులను ఏర్పాటు చేశాడు. కావున ప్రజలందరూ ఏ కొరత లేకుండా జీవించేవారు. పోడు వ్యవసాయమే కాక పాడి కూడా పుష్కలంగా ఉండేది. పాడిపంటలతో ఎక్కడ చూసినా పచ్చదనం తాండవమాడేది.**

**అయితే ఆరావళి రాజ్యంలో కొన్ని కథలు ప్రచారంలో ఉండేవి. రాజ్యానికి పశ్చిమభాగంలో కొన్ని యోజనాల దూరంలో ఒక లోయ ఉందని ఆ లోయలోకి అడుగు పెట్టిన వారెవరూ ప్రాణాలతో తిరిగి రాలేదని ఆ లోయలోకి వెళితే మృత్యువు ఎదుట పడటమే అని రకరకాల కథలు ప్రచారంలో ఉండేవి. ఆ లోయలోకి వెళ్లి ప్రాణాలు పోగొట్టుకోవడం ఎందుకు అని అక్కడికి వెళ్లే ఆలోచన కూడా ఎవరూ చేసేవారు కాదు.**

* * *

హఠాత్తుగా ఆరావళి రాజ్యంలో కలకలం బయలుదేరింది. కొంతమంది దక్షిణ ప్రాంతానికి వెళ్లిన పశువుల కాపరులు మాయమైపోయారని వార్త కలకలం రేపింది. అంతేకాక వారిని వెతుకుతూ వెళ్లిన వారు

కూడా మాయమైపోవడం మొదలైంది.

అలా మాయమైపోతున్న వారిని వెతకడానికి కొందరు బయలుదేరారు. యథాప్రకారంగా వారు కూడా అంతు చిక్కకుండా మాయమైపోయారు. సభలో కొలువు తీరిన ఆకాశవర్మకు మహామంత్రి తదితరులకు ఏదో కలకలం వినిపించింది. వెంటనే అక్కడున్న భటులు ఆ కలకలం జరుగుతున్న చోటు నుండి కొందరిని మహారాజు ఎదుట ప్రవేశపెట్టారు. వారందరూ తమతమ వాళ్లందరూ మాయమైపోతున్నారని వారిని వెతుక్కుంటూ వెళ్లినవారు కూడా తిరిగి రావడం లేదని చెప్పగానే అక్కడున్న సభాసదులు అందరూ ఆశ్చర్యపోయారు. మాయం కావడం ఏమిటి అని రాజు ప్రశ్నించగా.. ఒక పౌరుడు మహారాజా మన రాజ్యానికి దక్షిణదిశగా వెళుతున్న వారందరూ ఒక ప్రదేశంలో మాయమవుతున్నారు. వారిని వెతుకుతూ వెళ్లిన వారు కూడా మాయమయ్యారు. మహారాజా తమరే మమ్మల్ని రక్షించాలి అని విన్నవించుకున్నాడు. అది విన్న ఆకాశవర్మ కొంతమంది భటులను పిలిచి దక్షిణదిశగా వెళ్లి అక్కడున్న మాయారహస్యం ఏమిటో తెలుసుకుని రమ్మన్నాడు. వెంటనే ఆ భటులందరూ గుర్రాల మీద దక్షిణం వైపుగా బయలుదేరారు.

**రెండు దినాల అనంతరం..**

భటులు దక్షిణం వైపుగా తీసుకెళ్లిన గుర్రాలు రాజప్రాసాదం ముందుభాగంలో నిలబడి ఉన్నాయి. అది చూసిన ఇతర సైనికులు ఆశ్చర్యపోయారు. గుర్రాలు తిరిగి ఎలా వచ్చాయో వాటిని తీసుకెళ్లిన భటులు ఏమయ్యారో ఎవరికీ అర్థం కాలేదు. పరుగుపరుగున వెళ్లి

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/book/Pachchala+Loya+Patala+Sunda
ri](http://kinige.com/book/Pachchala+Loya+Patala+Sundari)**

* * *